మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజిలు - 8
సంచిక : 117 వెల - రూ 5:00


Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

ఆదివారం 28 జూలై 2024

## నేడే లాల్ దర్జా మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు
-బోనాల జాతరకు సర్వం సిద్ధం



8లో..

## ప్రజలపై పన్నుల భారం మోపం



ఖజానాకు గండిపడకుండా కట్టడి చేస్తాం
గత ప్రభుత్వం మాదిరి గాలికి బడ్జెట్ పెట్టలేదు..
లక్ష్మీదేవి, పాలమూరు ప్రాజెక్ట్‌లకు ప్రాధాన్యత
ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
శాసనసభలో బడ్జెట్ సాధారణ చర్చకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం

**హైదరాబాద్, (ప్రజా మంటలు):** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ

మిగతా 7లో..

# అవినీతికి పరాకాష్ట కేసీఆర్ పాలన

- 2029 నాటికి పాతబస్తీకి మెట్రోరైలు మార్గం నిర్మించి తీరుతాం
- ఆ తర్వాత అదే రైల్‌లో అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి ఓల్డ్ సిటీకి వెళ్తా
- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే వెనుకబాటు - అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా- డిప్యూటి సీఎంను చేస్తా: సీఎం రేవంత్- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి - అబద్ధాలతో సభను ఇంకా తప్పదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా స్పందించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్, (ప్రజా మంటలు):** : రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ పాతబస్తీకి మెట్రో రైలు అంశాన్ని లేవనెత్తారు. ఎప్పటిలోగా మెట్రో రైలు నిర్మాణం చేపడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. " పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసింది. మెట్రో నిర్మాణంపై ఎల్అండ్‌టీతో చర్చలు జరుపుతున్నాం. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్టుకు గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది. స్థిరాస్తి సంస్థల భూముల ధరలు పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ నుంచి ఎయిర్ పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయి. మెట్రో అవసరం లేని మార్గాల్లో నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ ప్రభుత్వం ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో నిర్మించనుంది. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో రైలు నిర్మాణం చేపడతాం.

మిగతా 2లో..

## వాస్తవదూరంగా బడ్జెట్

- ఆదాయం చూపకుండా కేటాయింపులు
- ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు
- బడ్జెట్‌పై హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్, (ప్రజా మంటలు):** మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు.ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు

మిగతా 2లో..

## పొలిట్రిక్స్

చేయుకుంటే ఎద్దేవా
చేస్తేనేమో విమర్శ ,
రాష్ట్ర 'సర్కారు' పై
ప్రతిపక్షాల లావా !

పడిలేచిన కెరటంలా
గులాబి 'బాస్' గురి
రానున్న పురపాలక
ఎన్నికలకిదేనా నగారా? !

-న్యాలకంటి నారాయణ
9346200066

# భద్రాచలం వద్ద ఉగ్రగోదారి


- మరోమారు పెరిగిన వరద
- మూడో ప్రమాద హెచ్చరిక
- ధవళేశ్వరం వద్ద ఉధృతంగా నదీ పరవళ్లు
- శ్రీశైలం జలాశయానికి భారీగా వరద
- సుంకేశుల నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ
- తుంగభద్రకు పెరిగిన వరద ప్రవాహం



**భద్రాచలం (ప్రజా మంటలు):** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం,

మిగతా 2లో..

## ప్రజా నాడి




## రాజకీయలబ్దికి మేడిగడ్డను వాడుకుంటున్నారు

- బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చినా తెలంగాణపై అదే వివక్షా?: కేటీఆర్



**హైదరాబాద్, (ప్రజా మంటలు):** మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోంది, దీనిని కేవలం రాజకీయ విమర్శలకే వాడుకుంటోందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగు లను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలు వీడి వెంటనే మరమ్మతులు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణపై ప్రధాని మోదీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 'సాబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారని విమర్శించారు. తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని చెప్పారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోదీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఏం ప్రయోజనం అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి 8 సీట్లు ఇచ్చింది రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని ప్రశ్నించారు.

## ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలు షురూ..

- కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు



**పెద్దపల్లి (ప్రజా మంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు

మొదటి పేజీ తరువాయి

# వాస్తవదూరంగా బడ్జెట్

తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. విధానాల రూపకల్పన కంటే మమ్మల్ని తిట్టడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో చూపారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బ్జడెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బ్జడెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.



## రాయికల్ మిని ట్యాంక్ బండ్, ప్రభుత్వ భవనాలను పరిశీలించిన దావ వసంత

రాయికల్ జూలై 27 (ప్రజామంటలు):
రాయికల్ పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ మరియు ప్రభుత్వ భవనాలను పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాయికల్ పట్టణంలో అభివృద్ధి పనుల నిధులు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఆనాడు కల్వకుంట్ల కవితక్క ఇచ్చిన రూ. 25 కోట్ల నిధుల పనులే నేటికీ కొనసాగుతున్నాయి తప్ప ఒక్క పైసా నిధులు తెచ్చి ఎమ్మెల్యే రాయికల్ పట్టణం, మండలం అభివృద్ధి చేయలేదు. మినీ ట్యాంక్ బండ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. వాటి పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి. ప్రభుత్వ భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని బిఆర్ఎస్ లో గెలిచి,కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేస్తున్న. కవితక్క ఇచ్చిన నిధులు తప్ప, ఎమ్మెల్యే సీడిపి నిధులు కేటాయించలేదు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. దానికోసం ఎమ్మెల్యే పార్టీ మారాడని పేర్కొనడం విడ్డూరం. రైతు వ్యతిరేకి అని విమర్శించిన రేవంత్ సమక్షంలో ఈ జగిత్యాల పక్షపాతి చేరాడు. కళ్యాణలక్ష్మి షాది ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైంది? జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారడంతో తులామో, మాసమో తెస్తాడని నియోజకవర్గం ప్రజలు ఎదిరి చూస్తున్నారు. పెన్షన్ లు మేమే ఇచ్చామని చెప్పి ఎన్నికల్లో కేసీఆర్ బొమ్మ పెట్టుకొని గెలిచి కాంగ్రెస్ కి వెళ్లారు. ఆరు గ్యారంటీ లు 13 హామీల్లో ఎన్నింటికి బడ్జెట్ కేటాయింపులు చేశారో, కేటాయించని వాటి అమలు పరిస్థితి ఏంటి అనేది ప్రజలకు ప్రభుత్వం, ప్రతినిధులు సమాధానం చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ తెలంగాణ సమాజానికి శ్రీరామ రక్ష. ప్రతిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వంను నిలదీస్తున్నారు. నమ్మి ఓట్లేస్తే పార్టీ మారి తమ నమ్మకాన్ని వమ్ము చేశాడని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన బీఆరెస్ పక్షాన మేమంతా అండగా ఉంటాం. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు రాచమడుగు స్పందన, కౌన్సిలర్లు శ్రీరాముల సువర్ణ సత్య నారాయణ, తురగ శ్రీధర్ రెడ్డి, మరాంపెల్లి సాయి, మహేష్ గౌడ్, నాయకులు లావుడియా సురేందర్ నాయక్, ఉదయశ్రీ, దొంతి నాగరాజు, గంగాధర్, బర్కం మల్లేష్, చాంద్, హరికృష్ణ, రాజేశం, రాంచంద్రం, వినోద్, శ్రీనివాస్, రాంచంద్రం, బబ్లూ, రాంప్రసాద్, బుక్యా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం వద్ద ఉగ్రగోదారి

కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ట, వైనతేయ నదీ పాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతమి గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకనైజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.

శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.శ్రీశైలం



జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి శివారులోని సుంకేశుల జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 82,300 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 20 గేట్లు ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో 75,220 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి తరలివెళ్తోంది. సుంకేశుల పూర్తి స్థాయి నీటి నిల్వ 1.235 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.507 టీఎంసీలుగా ఉంది. తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగిందని డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి 1,03675 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1631.68 అడుగులకు గాను 100.52 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. పలు కాల్వలకు, నదికి 1,17,571 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# అవినీతికి పరాకాష్ట కేసీఆర్ పాలన

78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక ఇచ్చాం. పాతబస్తీ, ఎయిర్‌పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతాం. రెండో దశకు ఇప్పటికే భూ సేకరణ మొదలుపెట్టాం.తెలంగాణకు నిధుల విషయంలో కేంద్రం వివక్ష చూపుతోంది. నిధులన్నీ యూపీ, బిహార్, గుజరాత్‌కే కేటాయిస్తున్నారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని బహిరంగసభ వేదికగా మోదీకి చెప్పాను. రాష్ట్రాల పట్ల పెద్దన్నలాగా వ్యవహరించాలని కోరా. ప్రధానిని పెద్దన్న అని సంబోధించటంలో తప్పేముంది. రాష్ట్రానికి నిధులు సాధించటం కోసమే పెద్దన్న అని సంబోధించాను.ఫెడరల్ సిస్టంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవాల్సిందే. చేయాల్సిన ప్రయత్నాలు పూర్తిగా చేయాల్సిందే. వాళు ఇవ్వనంత మాత్రాన రాష్ట్రాభివృద్ధి ఆగదు. చాలా ఫైనాన్షియల్ సంస్థలు తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. 2029 ఎన్నికల నాటికి పాతబస్తీకి మెట్రోరైలు నిర్మించి అదే మెట్రో రైల్‌లో అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి ఓల్డ్ సిటీకి వెళ్తా" అని సీఎం అన్నారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని, వరంగల్‌ను లండన్‌గా మారుస్తామని, కరీంనగర్‌ను న్యూయార్క్ చేస్తామని అబద్ధాలు చెప్పి మోసం చేయబోమని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడు తున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు.

# కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

### - అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం

### - 8మంది ప్రయాణికుల దుర్మరణం

శ్రీనగర్ జూలై 27 (ప్రజామంటలు):




జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు జులై 13న దొడ జిల్లాలో ప్రమాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# భూములు కోల్పోతున్న రైతులు గ్రామ పంచాయతీకి వచ్చి నోటీసులు పొందండి

### ట్విట్టర్ ద్వారా సమస్యలు తెలుపుతే పర్యవసానం ట్విట్టర్ ఖాతా బ్లాక్ చేయడం కొసమెరుపు

జగిత్యాల రూరల్ జూలై 27 (ప్రజామంటలు):
జగిత్యాల మండలం కల్లెడ గ్రామానికి చెందిన రైతుల భూములు నేషనల్ హైవే లో కోల్పోతుండగా సదరు రైతులకు సమాచారాన్ని ఇచ్చే నోటీసులను స్థానికంగా ఉండే వాట్సాప్ గ్రూపులో సమాచారం ఇచ్చి గ్రామ పంచాయతీకి వచ్చి భూములు కోల్పోయే రైతులు తమ నోటీసులు పొందాలని మెసేజ్ ను పంపి చేతులు దులుపుకున్నారని అదే గ్రామానికి చెందిన రైతు సామ తిరుపతిరెడ్డి నోటీసుల విషయంపై రూరల్ తాసిల్దార్ ను ఫోన్లో సంప్రదించగా సిబ్బంది లేకపోవడంతో వాట్సాప్ లో సమాచారం ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ జవాబు ఇచ్చినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి భూములు కోల్పోతున్న రైతులను ప్రత్యక్షంగా కలిసి వారిని సంప్రదించి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ రైతులను అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదని తిరుపతి రెడ్డి అన్నారు. గతంలో సైతం తమ గ్రామానికి సంబంధించిన సమస్యలను ట్విట్టర్ ద్వారా అప్పటి కలెక్టర్కు పలుమార్లు సమస్యలను ఏకరువు పెట్టడం జరిగిందని దాని పర్యవసానం తన ట్విట్టర్ అకౌంట్ ని అధికారులు బ్లాక్ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో భూములు కోల్పోతున్న రైతులను స్వయంగా కలిసి సంప్రదింపుల ప్రక్రియ జరిపి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.





# రెండున్నర కోట్ల నగదు కేసు ఛేదన

### పారిపోయిన ఉద్యోగిని పట్టుకున్న పోలీసులు

### ఎటిఎం నగదుతో పరారైన ఉద్యోగి పట్టివేత

రాజమండ్రి,జూలై27 (ప్రజా మంటలు): సంచలనం సృష్టించిన రెండున్నర కోట్ల నగదు దోపిడీ కేసు నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. కేవలం 12 గంటల్లోనే ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాతో మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీకి సంబంధించిన హిటాచీ ప్రైవేట్ సంస్థ ఉద్యోగులు అశోక్ కుమార్, రాజబాబు లు ప్రతీరోజు ఏటీఎంలలో నగదు నింపుతారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో అశోక్ కుమార్ రూ.2.20 కోట్ల నగదుతో పరారయ్యాడన్నారు. ఐదు పోలీస్ బృందాలతో గాలించామని... కొత్తపేటలో షిఫ్ట్ కారును వదిలి సెల్‌ఫోన్ విడిచి పెట్టి పరారైనట్లు గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి నిందితుడ్ని పట్టుకున్నామని తెలిపారు. 50 వేలు కారు అద్దెకు ఇచ్చారన్నారు. రూ.2.20 కోట్లు నిందితుడు నుంచి రికవరీ చేశామన్నారు. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా రికవరీ చేశామని తెలిపారు. నిందితుడిని 12 గంటల లోపే పట్టుకున్నామని తెలిపారు. నిందితుడు నాలుగేళ్ల నుంచి హిటాచీ సంస్థలో పని చేస్తున్నాడని.. విలాసవంతానికి అలవాటుపడి రెండు వారాలుగా దోపిడీకి పథకం చేసుకున్నాడన్నారు. ప్రతీరోజూ ఏటీఎంలలో నగదు పిల్ చేయటం వల్ల ఎక్కువ డబ్బుతో వ్యాపారం చేయాలనే కోరికతో ఇలాంటి దారుణానికి పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితుడిని మండపేట సమీపంలో పట్టుకున్నట్లు చెప్పారు. బ్యాంక్‌లు ఏటీఎంలలో నగదు నింపే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తున్నారని.. బ్యాంక్‌లను కూడా జీపీఎస్‌తో అనుసంధానం చేస్తామన్నారు. సీసీ కెమెరాలు కూడా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో పోలీస్ ప్రజలకు మరింత దగ్గరవుతుందని... రాత్రిపూట రోడ్లపై తిరిగే నేరస్తులను కట్టడి చేస్తామని ఎస్పీ నరసింహ కిషోర్ వెల్లడించారు. పోలీసుల క్విక్ రియాక్షన్‌పై అభినందనలు వెల్లువెత్తున్నాయి. బీఆర్ అంబేదక్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరంపురం మండలానికి చెందిన వాసంశెట్టి అశోక్ కుమార్ హెచ్‌డీఎస్‌సీలో ఉద్యోగం చేస్తున్నాడు. అశోక్ కుమార్ ఏటీఎంలలో నగదు నింపే ఉద్యోగి. ఈ క్రమంలో ఎప్పటిలాగే తోటి సిబ్బందితో కలిసి దానవాయిపేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి రెండున్నర కోట్లు నగదు తీసుకొని ఏటీఎంలలో నగదు నింపేదుకు అశోక్ బయలుదేరాడు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు చెందిన 19 ఏటీఎంలలో రెండున్నర కోట్ల రూపాయలు ఫిల్లింగ్ చేయాల్సి ఉంది. అయితే మార్గమధ్యలోనే తోటి సిబ్బంది కళ్లుగప్పి నిందితుడు నగదుతో ఉడాయించాడు. విషయం తెలిసిన బ్యాంకు అధికారులు నిందితుడిపై రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు అశోక్‌కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టి 12 గంటలలోపే నిందితుడు అశోక్‌ను అరెస్ట్ చేశారు.

## పోలవరం నిర్వాసిత కాలనీల్లో మంత్రుల పర్యటన

**బాబు ఆదేశాలతో ..ప్రజల కష్టనష్టాలపై ఆరా - వారికి అండగా ఉంటామని హామీ**

పోలవరం,జూలై27 (ప్రజా మంటలు): వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.





# జగన్ బటన్ నొక్కుడులోనూ అవినీతి

### పూర్తిస్థాయి విచారణ జరిపించాల్సందే - మాజీమంత్రి దేవినేని ఉమ డిమాండ్

విజయవాడ, జూలై27 (ప్రజా మంటలు): ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు మీడియా ముందు మాట్లాడే ధైర్యం లేదని, అందుకే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో బ్లూ మీడియాకు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. 151సీట్లు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు మీడియా ఎదుటికి రాలేదు, మరిప్పుడు 11సీట్లకే పరిమితమైనా రారా? అంటూ జగన్‌ను ప్రశ్నించారు. చెరువు మీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో జగన్ రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశారని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపారని మాజీ మంత్రి దేవినేని ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ బటన్ నొక్కుడుతో పేద వర్గాలకు ఎంత వెళ్లాయో, తాడేపల్లి ప్యాలెస్‌కు ఎంత వెళ్లాయో ఆర్థికశాఖ లోతైన విచారణ జరపాలని మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐదేళ్ల పాలనలో రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా ఆయన ముఖంలో పశ్చాత్తాపం, పరివర్తన కనిపించడం లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ సిగ్గులేకుండా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారని ఆయన మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి లేదని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. పోలవరం ప్రాజెక్టు 2,400మీటర్ల విస్తీర్ణం అని జగన్ మాట్లాడుతున్నారు, ఆయన ఇంజినీర్ ఎప్పుడు అయ్యాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. 2021సంవత్సరంలో కేంద్రం నుంచి డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ వచ్చి చెప్పేవరకూ వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, వాళ్లు చెప్పేవరకూ వాస్తవాలు బయటకు రాలేదని ఆయన అన్నారు. ఏజెన్సీ మార్చి గత ప్రభుత్వం తప్పుచేసినట్లు కేంద్రం చెప్పిందని, జగన్ రెడ్డి మూర్ఖత్వంతో తీసుకున్న నిర్ణయం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు దేవినేని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని ఢిల్లీలో ధర్నా చేస్తారు గానీ అసెంబ్లీ వచ్చి మాత్రం ఆయన మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని పరిస్థితులపై ట్వీట్లు పెడుతున్న జగన్.. అసెంబ్లీకి మాత్రం రావడం లేదన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్‌లో నీలి మీడియాకు పరిమితం అయ్యారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు.



# భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు

### అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల, జూలై27 (ప్రజా మంటలు): తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సామాన్య భక్తులకు వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వేంకటేశ్వరుని ఆశీస్సులతో తితిదే అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెంకయ్య చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు.

## కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

### మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్,జూలై27 (ప్రజా మంటలు): పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ పై జరిగిన హత్యాయత్నం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తుచేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ కోరీ గౌరవార్థం సభను నిర్వహించున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## కమలాహ్యారిష్‌కు భారీ విరాళం

**కథనాలతో నెట్‌ఫ్లిక్స్ బాయ్‌కాట్‌కు పిలుపు**

**నెట్టింట్ జోరుగా సాగుతున్న చర్చ**

వాషింగ్టన్,జూలై27 (ప్రజా మంటలు): ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట్లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా డెమొక్రాటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉన్న కమలా హారిస్‌కు ఆ ఓటీటీ సహ వ్యవస్థాపకుడు రీడ్ హేస్టింగ్స్ భారీ విరాళం ఇచ్చినట్లు కథనాలు వెలువడటమే అందుకు కారణం. ఆయన సుమారు 7 మిలియన్ల డాలర్లు విరాళం ఇచ్చినట్లు వాటి సారాంశం. ఒక రాజకీయ ప్రచారానికి ఇప్పటివరకు హేస్టింగ్స్ ఇచ్చిన పెద్దమొత్తం ఇదేనని సమాచారం. నిరాశకు గురిచేసిన డిబేట్ తర్వాత మేం మళ్లీ గేమ్‌లోకి వచ్చాం అని హారిస్‌ను ఉద్దేశించి హేస్టింగ్స్ వెల్లడించినట్లు తెలుస్తోంది. దాంతో క్యాన్సిల్ నెట్‌ఫ్లిక్స్ హ్యాష్‌ట్యాగ్ నెట్టింట్లో ట్రెండ్ అవడం మొదలైంది. నేను గతంలోనే ఆ పనిచేశా. మీరు క్యాన్సిల్ చేయకపోతే ఇప్పుడు చేయండి అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. మనకు ఎన్నో ఓటీటీలు అందుబాటులో ఉన్నాయి. దేశభక్తులారా ఏం చేయాలో మీకు తెలుసుగా..? ఆయన మద్దతుకు ప్రతిఫలం అందించండి అంటూ మరొకరు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. వీరంతా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మద్దతుదారులని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. కొన్ని నెలల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇటీవల కాలంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్‌పై ఒక దుండగుడు హత్యాయత్నానికి పాల్పడటంతో ఆయనకు లభిస్తోన్న మద్దతు అనూహ్యంగా పెరిగింది. అదే సమయంలో ప్రత్యర్థి వర్గంలో మార్పులు జరిగాయి. అధ్యక్షుడు జో బైడెన్ పోటీ నుంచి వైదొలిగారు. హారిస్‌కు తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత నుంచి ఆమెకు స్వపక్షంలోను మద్దతు పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే ఆమెపై ట్రంప్ వర్గం నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



### ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎస్.ఆర్.





చిగురుమామిడి జూలై 27 (ప్రజామంటలు): కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్న చిట్యాల మనోహర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం గునుకులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అరకాలపల్లి లో మృతుని కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మనోహర్ రెడ్డి ఆర్టీసీ డ్రైవర్ గా వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో పని చేస్తూ డ్రైవర్ గా తన డ్యూటీని సక్రమంగా నిర్వహించేవాడని, ఉద్యోగ రీత్యా ఉమ్మడి జిల్లాల్లో ఏ డిపో కు ట్రాన్స్ఫర్ చేసినా పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకునే వాడని, ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేర్చేవాడని, ఆర్టీసీకి కూడా నష్టం కలగకుండా చూస్తూ తన వృత్తిని ఎంతో నైపుణ్యతతో, నమ్మకంతో చేసేవాడని అలాంటి వ్యక్తి అదే ఆర్టీసీ డిపోలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణం వారి కుటుంబానికి ఎంతో తీరనిలోటని ఆయన కుటుంబాన్ని ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలని,కుటుంబం లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని, సంస్థ నుండి ఆయనకు రావలసిన అన్ని రకాల బెన్ ఫిట్స్ అందించేందుకు ఆర్టీసీ సంస్థతో, మాట్లాడుతానని తెలిపారు. మనోహర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.వీరి వెంట బీజేపీ ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోలజు సంతోష్, రైతు సంఘం నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, అనిల్, కిరణ్, వంశీ, సాయి తదితరులు ఉన్నారు.

### మైనర్ బాలికలపై అత్యాచారం (మూడు) కేసులలో నిందితునికి ప్రతి కేసులో 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష

**కృషి చేసిన అధికారులను అభినందించిన తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీ షికాగోయల్**



గొల్లపల్లి జులై 27 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్ గా చేస్తాడు. బాలికలకు తన సెల్ ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి వారిపై లైంగిక దాడి చేసేవాడు, బాలికలను బెదిరించి బైక్ పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడు. ఈ విధంగా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డాడని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించారు ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద గొల్లపల్లి పిఎస్ అప్పటి ఎస్సై ఎం,శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డీఎస్పీ రత్నాపురం ప్రకాష్ కేసు విచారణలో భాగంగాలో భాగంగా సాక్షులను విచారించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కఠిన కారగార శిక్ష మరియు 5000 జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. పై కేసులలో బాధిత బాలికలకు న్యాయం చేయడంలో మరియు నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులు డీఎస్పీ ప్రకాష్, సీ.ఐ కోటేశ్వర్, ఎస్.ఐ ఎం శ్రీధర్ రెడ్డి, పీపీ %ష%. బాల త్రిపుర సుందరి , భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ తేజ, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ సిఎం ఎస్ , టీంను శనివారం హైదరాబాద్ లో ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీ శ్రీమతి షిఖా గోయల్ ఐపీఎస్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో డిఐజి రెమా రాజేశ్వరి ఐపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం

ఇబ్రహీంపట్నం జూలై 27 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సమావేశం అమ్మకాపేట గ్రామంలో మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి గారి అధ్యక్షతన వంజరి సంఘ లో బిజెపి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఏలేటి నరేందర్ రెడ్డి రావడం జరిగింది నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు వారికి అన్ని విధాలుగా అండగా ఉండి వారిని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ గా గెలిపించుకుంటామని ఇబ్రహీంపట్నం మండల జడ్పీటీసీ బిజెపి కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి రైతులకు చిరువ్యాపారులకు సంతోషాన్ని కలిగించిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో నామమాత్రంగా ఒకటి రెండు పథకాలను నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరుగ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కోరడం జరిగింది అలాగే నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అన్ని విధాలుగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని వారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, ఓబీసీ కార్యదర్శి బండి గోపాల్, ఓబీసీ మండల అధ్యక్షులు మాలేపు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం సంజీవ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, జలందర్, కార్యదర్శిలు భాశెట్టి గణేష్, వెంకటస్వామి, ఏళ్ల శ్రీనివాస్ గుండేటి సతీష్, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జిలు, మండల కార్యవర్గం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి సూదిని జైపాల్ రెడ్డి

## జూలై 28... జైపాల్ రెడ్డి వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



రాజకీయాల్లో ఆయనది ప్రత్యేక శైలి. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. ఐదుసార్లు ఎంపీగా.. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, దశాబ్దాల రాజకీయ జీవితంలో మేధావిగా, సకల విషయ పరిజ్ఞానిగా, నిగర్విగా, నీతి, నిజాయితీలకు మారు పేరుగా అవిభక్త ఆంధ్ర ప్రదేశ్, దేశ రాజకీయాల్లో తన ప్రత్యేకత చాటిన అనుభవ శాలి ఆయన. విధి ఆయనపై చిన్నచూపు చూసినా, అంగవైకల్యమును జయించి, మానసిక స్థైర్యాన్ని వశం చేసుకుని, సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగిన అలుపెరగని యోధుడు ఆయన. భారత ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా విధించబడిన అత్యాయక స్థితి నిర్ణయాన్ని వ్యతిరేకించి, తామున్న పార్టీకి రాజీనామా చేసి, ఏకంగా పార్టీ అధినేత్రి ఇందిరా గాంధీనే ఎదిరించి ఆమెపై ఎంపీ స్థానానికి ఎన్నికల్లో పోటీకి నిలబడ్డ ధీశాలి ఆయన. ఆయనే రాష్ట్ర రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న తెలంగాణ గర్వించ దగిన మేధావి సూదిని జైపాల్ రెడ్డి.

జైపాల్ రెడ్డి నాలుగు సార్లు శాసన సభ్యునిగా, జనతా పార్టీ జనరల్ సెక్రెటరీగా, మహబూబ్‌నగర్ ఎంపీగా, మిర్యాలగూడ ఎంపీగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, పాలు మార్లు కేంద్ర మంత్రిగా, పని చేసిన విశేష అనుభవ శాలి. పార్టీలకు అతీతంగా నేతలతో చనువు పెంచుకున్న, ప్రేమను పంచుకున్న గొప్ప నాయకుడు జైపాల్ రెడ్డి.

ఉస్మానియాలో విద్యార్థి నాయకుడిగా ఉండగానే జైపాల్ రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభం అయింది. కాంగ్రెస్ పార్టీలో చేరి, 1969లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. ఆ తర్వాత మరో మూడు సార్లు కూడా ఇదే నియోజక వర్గానికి ఆయన ఎమ్మెల్యేగా పనిచేశారు.

1975లో ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించగా, దీన్ని వ్యతిరేకిస్తూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. జనతా పార్టీలో చేరి, 1980లో ఇందిరా గాంధీపై మెదక్ ఎంపీ స్థానంలో పోటీకి దిగారు. అయితే, ఆయనకు ఓటమి చవి చూశారు. 1984లో జైపాల్ రెడ్డికి పార్లమెంటులో సభ్యుడిగా అడుగుపెట్టే అవకాశం తొలిసారి వచ్చింది. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఆయన గెలిచారు. 1985 నుంచి 1988 వరకు జైపాల్ రెడ్డి జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1990, 1996లో రాజ్యసభ ఎంపీగా ఎంపికయ్యారు. 1991 నుంచి 1992 వరకూ రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 1998లో జనతాదళ్ (సెక్యులర్) తరపున మహబూబ్ నగర్ ఎంపీగా రెండో సారి ఎన్నికయ్యారు. అదే ఏడాది ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం కూడా ఆయన అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి దక్షిణ భారత ఎంపీ ఆయనే.

1999లో జైపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. వరుసగా 1999, 2004లలో ఆ పార్టీ తరపున మిర్యాలగూడ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. 1999 నుంచి 2000 వరకు సభాహక్కుల ఉల్లంఘన కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. జైపాల్ రెడ్డి పలుమార్లు కేంద్ర మంత్రిగానూ పనిచేశారు. ఇంద్ర కుమార్ గుజ్రాల్ నేతృత్వంలో ఏర్పడ్డ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో, ఆ తర్వాత మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వాల్లో జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రి పదవులు చేపట్టారు.

2004లో, 2009లో యూపీఏ ప్రభుత్వ హయాంలో చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచీ ఎన్నికై... పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన ప్రధాన అంతర్గత పాత్ర పోషించారు. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా, సోనియా గాంధీకి విశ్వసనీయునిగా, ప్రత్యేక రాష్ట్ర సాధనలో బహిర్గతం కానీ ఆయన పాత్ర ఎన్నదగినది. రాష్ట్ర విభజన నివారణకై, ఆయనకు ముఖ్య మంత్రి పదవి ఇవ్వజూపినా, ప్రజల ఆకాంక్షల దృష్ట్యా ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించారనే ప్రచారం ఉంది. జైపాల్ రెడ్డి, చికిత్స పొందుతూ 2019, జూలై 28న మరణించారు.








## బెస్ట్ ఫ్రెండ్

సాయి ,వంశి మంచి స్నేహితులు . ఏడవతరగతి చదువుతున్నారు . ఒకరికొకరు సహాయం చేసుకోవడం , తినడానికి తెచ్చుకున్న వాటిని పంచుకుని తినడం, ఆడుకోవడం అన్నిటిని ఇద్దరు కలిసి చేసేవారు .

వంశీకి సోషల్, లెక్కలు అర్థం కాక కొంత కష్టంగా ఉండడంతో బాగా చదవలేక పోయేవాడు .

పరీక్షలు ఇంకా రెండు రోజుల్లో ప్రారంభమౌతాయి ఎలా చదవాలబ్బా అని బాధపడ్డాడు .ఎలాగోఅల ఈ పరీక్షలు గట్టెక్కేయాలని ఆలోచించాడు .
పరీక్షలు మొదలయ్యాయి . వంశి పక్కనే కూర్చుని సాయి పరీక్ష వ్రాస్తున్నాడు.
లెక్కలపరీక్షలో కొన్ని లెక్కలు రాక అవస్థపడుతున్నాడు వంశి. ఇకలాభంలేదని మెల్లగా సాయి కి సైగ చేసి" నాకు చూపించు నేను వ్రాసుకుంటా " అన్నాడు. సాయి ఎప్పుడు లేనిది ఇప్పుడు ఇలా అడుగుతున్నాడేమిటి అని ఆశ్చర్యపోయాడు సాయి .
ఉపాధ్యాయుడు అటు ఇటుతిరుగుతూ అందరిని గమనిస్తున్నాడు . సాయి వాడితట్టు చూసి "ఊ.. నేను చూపించను" అని తన పాటికి తాను వ్రాసుకు0టున్నాడు. వంశీకి దుఃఖం ముంచుకొచ్చింది. అలాగే ఆలోచిస్తూ తెలిసినవి వ్రాసి పేపర్ ఇచ్చేసి గబా గబా వెళ్ళిపోయి గ్రౌండ్లో చెట్టుకింద కూర్చున్నాడు .
సాయ పరీక్ష వ్రాసి ఇచ్చి. వంశీ ఎక్కడున్నాడ అని వెతుక్కుంటూ గ్రౌండ్ లో చెట్టు కింద కూర్చున్న వంశీదగ్గరకు వచ్చాడు. వెంటనే వంశి " ఒరేయ్ .. నీవు అసలు నా స్నేహితుడవేనా ? . ఇన్నాళ్ళు కలిసి ఆడుకున్నాం, పంచుకుని తిన్నాం. పరీక్షలో చూపిస్తే నీ సొమ్మేమి పోతుంది ? ఇదేనా స్నేహమంటే" అన్నాడు
" ఒరేయ్ ... అయిపోయిందా ? ఇంకేమైనా ఉందా ? నేను చెప్పేది నీవు నాకు మంచి స్నేహితుడవు అయితే వింటావు .. లేకుంటే నీ ఇష్టం " అనగానే వంశి .. " నేను నువ్వు చెప్పేది వినను " అన్నాడు చిరుకోపంతో
"సారీరా ... నేను చెప్పేది పూర్తిగా విను.. తర్వాత నన్నేమైనా అను ' అనగానే " సరే చెప్పు అని బుంగ మూతి పెట్టాడు .
"అమిలేదురా . ఈ ఆరు నెలల పరీక్షలల్లో చూపిస్తాననుకో..పరీక్షలు రాసేస్తావు. మరి సంవత్సర పరీక్షలలో ఎలా ? ..అప్పుడు చూపించమని అడగవని గ్యారంటి ఏముంది ? అప్పుడు ఇదే అలవాటుగామారుతుంది.
ఇంకో విషయమేమంటే సంవత్సర పరీక్షలు అవ్వగానే మానాన్నని వేరే ఊరికి ఆఫీసు వాళ్ళు బదిలీ చేస్తారట .అప్పుడు నీకెవరు చూపిస్తారు ? ఏడో తరగతి అయ్యాక ఎనిమిది ,తొమ్మిది పది అలా క్లాసులు పెరిగే కొద్ది పుస్తకాలు ,సిలబస్ పెరుగుతుంది కింద తరగతుల పాఠాలలోనివి అర్థంకాకపోతే పెద్దతరగతి పాఠాలుఅర్థం కావు. ఎందుకంటే ఆ పాఠాలు కింది తరగతి పాఠాలకు ఆధారం గావుంటాయి. ఇప్పుడు సరిగ్గా నేర్చు కోకుండా వుంటే అవి అసలు అర్థం కాక ఇబ్బంది పడుతావు. అందుకే అన్ని అర్థం చేసుకుని చదవాలి. తెలియకపోతే కాపి కొట్టడం తప్పు. కాపి కొట్టడం మాస్టర్ చూస్తే ఇద్దరినీ పేపర్ లాక్కుని బయటకు పంపడమో, బ్యాడ్గా ట్రీట్ చేయడమో చేస్తారు. అప్పుడు ఇది మన ఇంట్లో తెలిసి మన అమ్మానాన్నలు బాధపడుతారు . కాబట్టి నేను చెప్పిన దానిలో నిజాన్ని అర్థం చేసుకో.
ఈ రోజును0డి నీవు సాయంత్రం మా ఇంటికి రా ఒక గంట నీకు అర్థం కానివి చెప్పిస్తాను అరగంట ఆడుకుంటాం సరేనా " అన్నాడు ,.
సాయి చెప్పిన దానిలో విషయాన్ని గ్రహించి " నీవు చెప్పింది నిజమేరా. నా బెస్ట్ ఫ్రెండ్ నీవెరా . కాని నీవు వేరే వూరు వెళ్ళిపోతే నీలాంటి వాళ్ళు ఎవరు దొరుకుతారురా" అని కళ్ళల్లో నీళ్ళు పెట్టుకున్నాడు .
" ఏం పర్వాలేదు .మనం ఉర్లు దాటినా మన స్నేహం ఎక్కడికి పోదుఫోన్లు వున్నాయి, విడియో కాల్స్ చేసుకోవచ్చు. "సరే "అన్నాడు వంశి .. రోజు సాయి ఇంటికి వెళ్లి అన్ని నేర్చుకుని సంవ త్సర పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అయ్యామని సంతోషం తో వాళ్ళ తల్లి తండ్రులకు చెప్పారు.
అలాగే వంశీ ఇంటికి పోయి " నీకో శుభ వార్త రా. మానాన్నకు ట్రాన్స్ఫర్ ఆగిపోయిందట ప్రమోషన్ ఇచ్చి ఇక్కడే వుంచేసారోచ్ " అనగానే ఇద్దరు సంతోషపడ్డారు .

కంచనపల్లి ద్వారకనాథ్,
9985295605

# పాలస్తీనియన్ల జీవితానికి విలువ లేధా

## - గాజలో కాల్పులు ఆగాలి

దాదాపు తొమ్మిది నెలల నుంచి గాజ అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, హమాస్ అంతానికే కట్టుబడి ఉంది. కాల్పుల వలన శాంతి రాదని, హమాస్ ను ఓడించేదుకు పాలస్తానీయులను మట్టు పెట్టరాదు అని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా దేశాలు అభిప్రాయపడ్డాయి. ఈ మూడు దేశాలు కాల్పులను ఖండించాయి. ఇజ్రాయెల్ మానవత్వన్ని పాటించాలని డిమాండ్ చేశాయి. ఈ దేశాలు మరో అడుగు ముందుకు వేసి పాలాస్తినియుల భూబాగాన్ని ఆక్రమించడం, అక్కడ కాల్పులు జరపటం, కాల్పుల లో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకోవడం తొ తీవ్ర ఆందోళన చెందాయి. ఇదే విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం కూడ స్పష్టికరించింది. కనీసం కోర్ట్ మాటైనా ఇజ్రాయెల్ కాల్పులు నిలిపి వేసి గౌరవంగా ఉండాలి. అంతర్జాతీయ మానవ చట్టం కూడ ఇదే విషయాన్ని ఊట0కించింది .అయినా ఇజ్రాయెల్ ఇవి పట్టించు కోలేదు. కాల్పులు చేస్తూనే ఉంది. ఇప్పటికే గాజ లో భస్మి పటలమైన భవనాలు కుప్పలుగా ఉన్నాయి.

నగరమంతా రొధనలతో నిండి ఉంది. శిదిలాల కింద తమ వాళ్ళు ఎవరైనా ఉన్నారేమో నని పలువురు వెతుకులాడటం గుండెలను పిండేస్తుంది. ఇక చిన్నారుల ఆకలి కేకలు చూసే వారికి భాదలు కలిగిస్తుంది. వారు అరచి, ఏడ్చి సోమ్మ సిల్లి పోతున్నారు. పాపం చిన్నారుల అక్రందన ఇజ్రాయెల్ కు వినపడలేదా, సభ్య సమాజం ప్రశ్నిస్తున్న ప్రశ్న ఇది. ఇది చూడలేక మూడు దేశాలయినా ఆస్ట్రేలియా, న్యూజి లాండ్, కెనడా ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచాయి. తక్షణం కాల్పులు ఆపాలి అని డిమాండ్ చేశాయి. నెతన్యాహు చేతులు రక్తంతో కాక శాంతి అనే పన్నీరు తొ తడవాలి అని కోరుతున్నారు. రెండు ప్రాంతాల మధ్య సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించు కోవాలని, ఇవి రెండు రాజ్యాల కోసం కృషి చేయాలని, దీనిపై ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణం అంతర్జాతీయ న్యాయస్థానం దృష్టికి తీసుకు పోవాలని కోరుతున్నారు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయాలని, పౌరుల భద్రతకు, సంక్షేమానికి కృషి చేయాలని, ఇప్పటికే గాజ తీవ్రంగా దెబ్బ తినిందని, అనేక ప్రాంతాలు కుప్ప కూ లా యని, వాటి నిర్మాణానికి, ఆ శిధిలాలు తీసివేయడానికి ఎవరికైనా తలకు మించిన భారం అవుతుంది. అందుకని ఇజ్రాయెల్ పట్టు దలకు పోకుండా కాల్పులు ఆపి శాంతి కోసం కృషి చేయాలి. అంతర్జాతీయ కోర్ట్ కూడ శాంతినే కోరుతోంది. విశ్వంలో ఆస్ట్రేలియా న్యూ జి లాండ్, కెనడా దేశాలు ఇజ్రాయెల్ పై కాల్పులు జరపరాదని తహ తహ లాడుతున్నాయి. పలాస్తినియుల భూభాగాలు ఏవైనా ఆక్రమించుకుని ఉంటే వారికి తిరిగి ఇవ్వడం మేలు అనే దృక్పధంతో ఉంది. అయితే ఇజ్రాయెల్ ఆ విధంగా చర్యలు తీసుకోవడం లేదు. మూడు దేశాల రాజీ ప్రతిపాదన ఇజ్రాయెల్ ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. అందుకే అంతర్జాతీయ కోర్ట్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఇజ్రాయెల్ స్పందన తెలియరావడం లేదు. ఎవరు ఎన్ని చెప్పినా ఇజ్రాయెల్ వైఖరి లో మార్పు లేదు. హమాస్ అంతమే మా లక్ష్యం అనే ధోరణిలో ఉంది. నెతన్యాహు ఏ రాజీ ప్రతి పాదన ఆమోదించరు.

పైగా అగ్ర దేశ సహాయం కోరడం అతని యుద్ధ పిపాసికి నిదర్శనం. ఇక అగ్ర రాజ్యమే ఇజ్రాయెల్ ని కట్టడి చేయగలదు. నవంబర్ లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిసిన తరువాత, వచ్చే కొత్త అధ్యక్షుడు గాజ లో కాల్పుల విరమణకు ప్రయత్నం చేయాలి. ఒక వైపు రష్యా, ఉక్రైన్ యుద్ధం కూడ పరి సమాప్తి కావడానికి కూడ అమెరికా కొత్త అధ్యక్షుడు చర్యలు, రాజీ ప్రతి పాదనలు తీసుకువచ్చి అంతర్జాతీయ శాంతి, సహకారం కొరకు పాటు పడతారని, దేశాలు సఖ్యతకు కృషి చేయాలని కోరుకుందాం.

- కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

## చెట్టంత పచ్చదనం

కలుపుగా ఎంచబడితే
పెరికివేసే మొక్కలుగా గుర్తించబడితే
ప్రమాదకంగా పరిణమించిన
గడ్డి కోయకపోతే
సర్కారు తుమ్మ ఆక్రమిస్తే
కంప చెట్లు విస్తరిస్తే
శ్రమకోర్చి చెమటోడ్చిన రైతుకు
పొలం దుఃఖకౌగిలి
వ్యవసాయం బాధలలోగిలి
మేఘం జార్చిన ముత్యాలన్నీ
వ్యర్థ మొక్కల ఆకలి తీర్చితే
మొత్తం నేలసారాన్ని పీల్చితే
అవి
బలంగా మొలిస్తే నిటారుగా నిలిస్తే
విధ్వంసం జరగాల్సిందే బి
పొలం పరవశం పాడుమొక్కల
యమపాశమే బి
భూమాతేజి
మనిషి జీవితాన్ని చెట్టంత పచ్చదనంగా
పూయాలని కోరుకుంటూ

కోటం చంద్రశేఖర్ 9492043348

## కలామ్ కు సలామ్

అబ్దుల్ కలామ్ కు సలామ్
కలలు కనుమన్నాడు
కంటూనే ఉన్నాను
కష్టం లేకుండా!

సాకారం చేసుకోమన్నాడు
కావడం లేదు
కష్టం లేకుండా సాధించగలమా
ఇష్టమయినది!

అల్లావుద్దీన్ లేడు
అద్భుత దీపం ఇవ్వడానికి!

జగ్గయ్య.జి
9849525802

## నట్టింట దేవుళ్ళు..

మన పాదాలు నేల తల్లిని తాకక ముందే
వాళ్ళే నేలపై నడయాడారు
మనం పుట్టక ముందు వాళ్లు మామూలు
మనుషులే!
పుట్టింతర్వాత ప్రేమను పంచి దేవుళ్ళయ్యేరు
కనిపెంచిన అనురాగానికి సాటి ఏదీ లేదు
ఈ జాగాన
వాళ్ళ మనసు గూటిలో మనం నిత్యం
ముద్దులొలికే బొమ్మలం
మన వయసును బట్టి మారేది కాదు వాళ్ళ ప్రేమ
మనమెప్పుడూ వాళ్ళకు అపురూపమే!
బాల్యంలో మట్టిలో పొర్లాడినా, పెద్దయ్యేక
వాళ్ళతో పోట్లాడినా చెరిగిపోని ప్రేమ అది
మనకు తెలీదు మన దేవుళ్ళు మన కళ్ళ
ముందే తల్లిదండ్రుల రూపంలో వెలిశారని!
దుమ్ము కొట్టుకు పోయిన వారి పాదాలు
ఒక్కసారి ముట్టుకుని చూడు..
జన్మజన్మల పాపాలు కొట్టుకు పోతాయి
వృద్ధాప్యంతో వణుకుతున్న వాళ్ళని సేవించి
తరించండి..
ఎన్ని క్షేత్రాలు తిరిగినా దక్కని పుణ్యఫలం
దొరుకుతుంది
ఎంత సంపదున్నా కలగని తృప్తి, ఆనందం
కలుగుతుంది
పార్వతీ పరమేశ్వరులంటే ఎక్కడో కైలాసంలో
లేరు..
ఇక్కడే! మన నట్టింటే నిత్యం మనని
పిలుస్తూ స్పృశిస్తూ దీవిస్తూ ఉన్నారు..!
మనకి అద్భుతమై జన్మనిచ్చారు అందుకు
కృతజ్ఞతగా భక్తులమై వాళ్ళను నిరంతరం
పూజిద్దాం!!
(జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం )

- భీమవరపు పురుషోత్తమ్
9949800253



## రంగుల లోకం..!

నా ముందు పొగడ్తలు
అందించే స్నేహ
హస్తాలు
అభినందించే చేతులు

నా వెనుక
విమర్శించే మనుషులు
అసూయపడే చూపులు
నిందించే నోళ్లు

సమయానుగుణంగా
నటించే సజీవ పాత్రలు
సమయాన్ని బట్టి
కదిలికలు
రంగుల లోకంలో....
సాటి మనుషులు మేటి
నటులు!

రచన:
శ్రీలత కొట్టె
హృదయస్పందన
జనగామజి

## సాహసం

భయపడితేజి
పులి నోరులో నీవు!
సాహసిస్తేజి
పులి గోరు నీ మెడలో!!

జగ్గయ్య.జి
9849525802

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

**కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి చేసి దొంగే...దొంగ దొంగ అని అరిచినట్టు ఉంది**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పర్యటనపై తుమ్మేటి సమ్మిరెడ్డి ధ్వజం**

# చంపినోడే సానుభూతి తెలిపినట్లు ఉంది బి ఆర్ ఎస్ యవ్వారం..!

జమ్మికుంట జూలై 27 (ప్రజామంటలు):
పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అబద్ధాలు, అసత్యాలు, అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టిన బిఆర్ఎస్ నేతలు ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నట్టు భ్రమిస్తున్నారని, అవే అబద్దాలతో ప్రజల దృష్టిని మళ్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లేందుకు కంకణం కట్టుకున్నారని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బిఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల పరిశీలన కోసం చేపట్టిన పర్యటనపై తీవ్రంగా ధ్వజమెత్తారు. లోయర్ మానేరు సందర్శనలో భాగంగా డ్యామ్ లో నీటి నిలువలేదని, మేడిగడ్డకు పోయి నీరు వృధా పోతుందని సత్యదూరపు ఆరోపణలతో నోటికొచ్చినట్టు మాట్లాడడం వారి అజ్ఞానానికి, అహంకారపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 45 శాతం మేర వర్షపాతం నమోదయిందని, మరి ఈ పాటి వర్షాలకి నీరు ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ నీటితో నిండి నీరు బయటకు పోవడానికి కారణం ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో దిగువ ప్రాంతానికి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంద న్న విషయం గ్రహించాలన్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే మేడిగడ్డ డ్యామ్ కుంగిపోయిందని, నీటి నిల్వకు ఇది ఎంత మాత్రం యోగ్యంగా లేదని డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. మీ నిర్వాకం వల్ల ఏటా వేలకోట్ల వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి పర్యటనలు చేసి అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజల్లో మీరు చులకనవ్వడం ఖాయమన్నారు. మీ హయాంలో జరిగిన విధ్వంసం, అవినీతి అక్రమాల వల్లే ప్రాజెక్టుల పరిస్థితి ఈ విధంగా తయారైందని దుయ్యబట్టారు. ఆత్మ పరిశీలన చేసుకోవడం మాని అభూత కల్పనలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే అభాసు పాలు కావడం తద్యమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి, ఎందుకు పనికి రాకుండా నిర్మించి దాని నిర్వహణకు వేలకోట్ల భారాన్ని మోపిన మీరే మొసలి కన్నీరు కారిస్తే దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. మీ తప్పిదాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కదిద్దే ప్రయత్నం చేస్తూనే ప్రజా పాలన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతు ప్రయోజనాల కోసం సుమారు 32 వేల కోట్ల వెక్కించి రైతు రుణమాఫీ శ్రీకారం చుట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయలే తప్ప మీ హయాంలో జరిగిన తప్పిదాలను, దుర్మార్గపు విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం పై రుద్దాలని చూస్తే ప్రజలు క్షమించబోరన్నారు. అహంకారపూరిత పాలనపై విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ నేతల్లో పరివర్తన రాకపోవడం విచారకరమన్నారు. కనీసం మీ



గురించి జనం ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. మీ విధానాలు మీ అణచివేత ధోరణులను ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు కూడా గడవకముందే ప్రభుత్వం వైఫల్యం చెందినట్టు చిత్రీకరించే ప్రయత్నం చేయడం, ఏడుపులు,పెడబొబ్బలు, గగ్గోలు పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ తానే పెద్ద మేధావినని తనకే అన్ని తెలుసు అనే అహంభావం ఇంకా వీడకపోవడం వారి అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీరు ప్రాజెక్టుల యాత్ర చేసిన, మోకాలి మీద నడిచిన, తలకిందులుగా తపస్సు చేసిన తెలంగాణలో మీకు భవిష్యత్తు లేదనేది గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ను చులకన చేయాలని కుయుక్తులు, కుట్రలు, కుతంత్రాలు పన్నడం ఆపి ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్ కోసం ఇంగిలి రామారావు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి



జమ్మికుంట జూలై 27 (ప్రజామంటలు):
గత 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నానని ఎన్ని ఎన్నికలు వచ్చినా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేశానని నాలాంటి నికార్సాయనా కార్యకర్తకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ బాబుకు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలి రామారావు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధికారం రావడం కోసం తాను ఆర్థికంగా నష్టపోయి ప్రతి కార్యకర్తను వారి కష్టాలను అర్థం చేసుకొని నా స్థాయిలో వారి సమస్యలు పరిష్కరించి ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీలు మారకుండా పార్టీ అభివృద్ధి కోసం ఉన్నానని నాకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**ముస్తాబైన మడిపల్లి దర్గా- దర్గా కమిటీ చైర్మన్ మహమూద్**



జమ్మికుంట (ప్రజామంటలు):
జమ్మికుంట మండల ప్రజలకు మడిపల్లి హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి దర్గా కమిటీ మహమూద్ విజ్ఞప్తి దర్గా నందు గంధం,ఉర్స్ ఉత్సవాలు 3 రోజుల పాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. 28న గుసుల్ షరీఫ్ మరియు గౌసేఆదం దస్తగిరి జెండా ఆవిష్కరణ, 29న గంధం, 30 న దీపారాధన మరియు ఉర్సు ఉత్సవాలు జరుగును కావున భక్తులందరూ పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా కమిటీ చైర్మన్ మహమూద్ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం



సికింద్రాబాద్ జులై 27 (ప్రజామంటలు):
ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవ వేడుకలను శనివారం బోలాక్పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మొక్కలను పంపిణీ చేశారు. క్లీన్ వాటర్, ప్లాస్టిక్ రహిత సమాజం అంశాలపై చార్ట్స్ ద్వారా స్టూడెంట్స్ కు అవేర్నెస్ కల్పించారు. ప్రతి ఒక్కరం తమ బర్త్ డే రోజున మొక్క నాటుతామని స్టూడెంట్స్ ప్రతిజ్ఞ చేశారు. ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ విజయ్, టీచర్లు జ్యోతి, సంపూర్ణ, ఐలయ్య, పేరెంట్స్ పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం

**వన మహోత్సవం ఇన్చార్జ్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో**



జమ్మికుంట (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శనివారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో సుమారు 200 మొక్కలను నాటారు ఇందులో భాగంగా విద్యార్థులచే ఎకో క్లబ్ క్లబ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఎకో క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్ గా పదవ తరగతి విద్యార్థి డి. ప్రవీణ్ ను ఎన్నుకున్నారు. ఎకో క్లబ్ మెంబర్లుగా వ్యవస్థ అవినాష్, లక్ష్మీ ప్రసన్న, సుదీప్, మణిదీప్, అంకిత, సాయిరాం, రేవతి, శ్రీనిత, రాజు, బాబా, సూర్యతేజ, ఉషశ్రీ లను ఎన్నుకున్నారు. వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ కే. శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రథమ బహుమతి బి. వంశీ కి, ద్వితీయ బహుమతి వేదశ్రీ లకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముఖ్యమంత్రి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి



## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు, పాల్గొన్న 200 మంది బాల బాలికలు

జనగామ జూలై 27 (ప్రజామంటలు): జనగామ, ధర్మకంచ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాస్థాయి అథెటిక్స్ ఎంపికలు జరిగాయి. ఈ జిల్లా స్థాయి ఎంపికలలో జిల్లా నలు మూలల నుండి దాదాపు 200 మంది బాల బాలికలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలకు జనగామ జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో ఎంపి కయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు ఏడవ తారీఖున సరూర్నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథెటిక్స్ పోటీలలో పాల్గొంటారని జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ ఎంపికలలో జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, కిష్టయ్య, హనుమంతరావు, రవీంద్ర ప్రసాద్, సైదులు, వంశీకృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని ఈనెల 29, 30, 31 తేదీలలో జంతర్ మంతర్ న్యూఢిల్లీలో జరుగు మహాధర్నా కు బీమార్మి అధినేత పార్లమెంట్ సభ్యులు చంద్రశేఖర్ అజాద్ ను ఆహ్వానించిన కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ .**



## మొక్కలు నాటడమే కాదు సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



జనగామ జూలై 27 (ప్రజామంటలు):
మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామ పంచాయతీ పరిధిలో గల టెక్స్ టైల్ పార్కుల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.... చెట్ల తోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని, దీంతో భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్. లత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా మురహరి రాజయ్య



ఇల్లందకుంట మండల్ జూలై 27 (ప్రజామంటలు):
సిరిసేడు గ్రామంలో నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శి మురహరి రాజు మండల గౌరవ అధ్యక్షులు కురిమిళ్ళ చిరంజీవి మురహరి శంకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగింది. సిరిసేడు కుల పెద్ద మనిషిగా మురహరి మొగిలి ని అధ్యక్షులుగా మురహరి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా మురహరి యదగిరి, ప్రధాన కార్యదర్శిగా కురిమిండ్ల బిక్షపతి కోశాధికారిగా మురహరి రమేష్ (మెడికల్) మరియు డైరెక్టర్లను మురహరి తిరుపతి మురహరి నరేందర్, మురహరి నాగరాజు, మురహరి రమేష్, మురహరి రాజకుమార్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి వద్ద అన్నదానం



సికింద్రాబాద్ జులై 27 (ప్రజామంటలు):
గాంధీ ఆసుపత్రి వద్ద పేషంట్ల సహాయకులకు జర్నలిస్ట్ కొత్త కల్పన అధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. తమ నాన్న వర్ధంతిని పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టడంలో ఉన్న తృప్తి మరేదాంట్లో లేదని అన్నారు. కార్యక్రమంలో మున్నూరు చందు, బెజ్జాడి కిరణ్ పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

మహాదేవపూర్ జులై 27 (ప్రజామంటలు):
ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు అలాగే కంటి సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మంది రావడం జరిగిందని వీరిని సోమవారం సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు ఈ కార్యక్రమానికి కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్ డాక్టర్ సహాయకులు షంషేర్ బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నల మల్లికార్జున్ తదితర సభ్యులు పాల్గొన్నారు.





## డాన్సర్ మధుకర్ మృతి

### సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్

ఎల్కతుర్తి జులై 27 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన వేల్పుల మధుకర్ అనారోగ్యంతో మృతి చెందాడు మధుకర్ కు గ్రామంలో మంచి పేరు ఉంది గొప్ప డాన్సర్ గా గుర్తింపు పొందాడు మధుకర్ మృతితో జగన్నాధపురం లో విషాద ఛాయలు అలుముకున్నాయి మధుకర్ మృతికి కారణాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మధుకర్ మృతితో ఒక మంచి కళాకారుని కోల్పోయామని సతీష్ కుమార్ తెలిపారు అంతిమయాత్రలో తోటి కళాకారులు పాల్గొని మంచి మిత్రుని కోల్పోయామని శోకసముద్రంలో మునిగారు.

## 6 లక్షల విలువ చేసే 2019.57 లీటర్ల మద్యం సీసాలు ధ్వంసం



జగిత్యాల జిల్లా ప్రతినిధి జులై 27 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ పరిధిలో ఉన్న ధర్మపురి, వెల్గటూర్, గొల్లపల్లి, పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 108 కేసులలో సుమారు 6 లక్షల విలువ గల 2019. 57 లీటర్ల మద్యం ను రోడ్ రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, ధర్మపురి సిఐ రామ్ నర్సింహా రెడ్డి, ఎక్సైజ్ మహేంద్ర సింగ్, ఎస్సైలు ఉదయ్ కుమార్ సతీష్, ఉమ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో గోదావరి వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన

### జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్



రాయికల్ జులై 27 (ప్రజామంటలు):
జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్.పి. అశోక్ కుమార్ జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న రాయికల్ మండలంలోని జగన్నాథపురం నాయకపోడు గ్రామం మరియు బోర్నపల్లి గ్రామాలను సందర్శించి, ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గోదావరి నది మరియు కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పుడు పోలీస్ శాఖ తరుపున ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటామని గ్రామస్థుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్థులకు భరోసా కల్పించారు. అదే విధంగా గోదావరిలోకి చేపల వేటకు, పశువుల మేతకు ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్.పి. వెంట జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, జగిత్యాల. రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్.ఐ. అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

ఎల్కతుర్తి జూలై 27 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కుక్క ముడి రాజయ్య వర్షం కారణంగా అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అలాగే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రజామంటలు ఎఫెక్ట్...!

## జమ్మికుంట పేరు పెద్ద ఊరు దిబ్బ... కథనానికి స్పందన...!

### తాత్కాలిక చర్యలో భాగంగా గుంతలో మొరం పోయించిన మున్సిపల్ సిబ్బంది..

### కుక్కల బెడద నుండి కాపాడండి

జమ్మికుంట జూలై 27 (ప్రజామంటలు):
ప్రజా మంటలు ఎఫెక్ట్...! పేరు పెద్ద ఊరు దిబ్బ అనే శనివారం ప్రచురించిన కథనానికి స్పందన వెంటనే స్పందన లభించింది. మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలలో భాగంగా బస్టాండ్ దగ్గరలో ఉన్న బ్రిడ్జ్ టర్నింగ్ దగ్గర అయినా గుంతలో మొరం పోయించి గుంతను కూడిపించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడం మూలంగా తాత్కాలిక చర్యలు చేపట్టినప్పటికీ భవిష్యత్తులో పట్టణమంతటా ఇటువంటి సమస్యలు తలెత్తకుండా రోడ్ల నిర్మాణాలు కానీ, డ్రైనేజీ నిర్మాణాలు కానీ, పిచ్చి కుక్కల బెడద నుండి కానీ ప్రజలను రక్షించి కాపాడాలని మున్సిపల్ అధికారులు వివక్ష లేకుండా పనిచేసి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.



# జమ్మికుంట ఎనిమిదో వార్డులో రోడ్డుపై నాటు వేసిన మహిళలు

### వార్డు ప్రజలను పట్టించుకోని 8వ వార్డ్ కౌన్సిలర్

### నిరసనగా రోడ్డుపైన నాటు వేసిన మహిళలు

జమ్మికుంట జూలై 27 (ప్రజామంటలు):
జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డ్ మారుతి నగర్ లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి లారీలు నడవడంతో రోడ్డుపై మనుషులు నడవడమే ఇబ్బందిగా మారిందని లారీలతో రోడ్లు ధ్వంసమై గుంటలుగా ఏర్పడి అడ్డం పడుతున్నామని కాలనివాసులు రోడ్డుపై ఉన్న వాటర్ లో వరి నాట్లు వేసి లారీలను అడ్డుకొని బైఠాయించారు రైస్ నిలువ గోదాం పై చర్యలు తీసుకోవాలని గోదాం వలన లక్క పురుగులు వస్తున్నాయని మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని ఎవరి స్వార్ధానికి వారు వచ్చి పోతున్నారని స్థానిక కౌన్సిలర్ కూడా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. మారుతి నగర్ కి రోడ్లు లేవని మాకు వెంటనే రోడ్లు మంజూరు చేయాలనీ స్థానిక మహిళలు డిమాండ్ చేశారు.



# చదువుకోవాలని ఉందా?

### కూలీగా మారిన బాలికను చూసి ఆగి, పలకరించిన ఎంపి బండి సంజయ్

### హాస్టల్ లో చేర్పించి, చదివిస్తానని బండి సంజయ్ హామీ

కరీంనగర్/ చొప్పదండి జూలై 27 (ప్రజామంటలు):
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనలో ఉన్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం చొప్పదండి నియోజకవర్గంలోని చర్లపల్లిలో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభంచి, తిరిగి వెళుతుండగా, గ్రామ శివారులో పొలం పనుల్లో నిమగ్నమైన రైతు కూలీలు జోరు వానలోనే రోడ్డుపైనే భోజనాలను చేయడాన్ని గమనించి, తన వాహనాన్ని ఆపారు. వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ కూలీల గుంపులో మైనర్ బాలికను చూసి 'ఏం తల్లి... పనికి వెళుతున్నవ్. చదువు ఇష్టం లేదా?'అని ప్రశ్నించడంతోపాటు కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. తన పేరు బోళ్ల అక్షయ అని, టెన్త్ క్లాస్ పాసైనప్పటికీ ఆర్థిక పరిస్థితి బాగోలేక కూలీ పనులకు వెళుతున్నానని బదులిచ్చారు. తనకు చదువుకోవాలని ఉందని చెప్పడంతో వెంటనే అక్కడున్న పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి పిలిచి బాలిక వివరాలు తీసుకుని వెంటనే కాలేజీలో చదివించడంతోపాటు, ఆసక్తి ఉంటే హాస్టల్ లో చేర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా అక్షయ్య బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పారు.



## హిందూ వాహిని లో పలువురు యువకులు చేరిక

### జిల్లా హిందూ వాహిని కమిటీల ఏర్పాటు

జగిత్యాల జూలై 27 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో హిందు వాహిని ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణ రాష్ట సంఘటన్ ముడుపు యాది రెడ్డి ఆధ్వర్యంలో హిందూ వాహిని లో పలువురు యువకులు చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట సంఘటన్ ముడుపు యాది రెడ్డి పలువురికి హిందు వాహిని బాధ్యతలను అప్పగించారు. , జగిత్యాల జిల్లా సంయోజక్ కొండబత్తిని అమర్ నాథ్, సహ సంయోజక్ వడ్లకొండ శ్రీనివాస్, మతులపురం శివాజీ, సంపర్క్ ప్రముఖ్ గా కోడిపెల్లి విష్ణు , ప్రచార ప్రముఖ్ గా గట్ల ప్రతాప్, మహిళా ప్రముఖ్ గా బూస గౌతమి, యువ ప్రముఖ్ గా కునారపు గణేశ్, న్యాయ ప్రముఖ్ గా సూర్య ప్రసాద్, సమాచార ప్రముఖ్ గా అల్లె రాము, ఆర్థిక ప్రముఖ్ గా కైలసపతి, కార్యాలయ ప్రముఖ్ గా బూస కిషోర్, బోధన ప్రముఖ్ గా మిట్టపల్లి హరీష్, భూ ఆక్రమణ ప్రముఖ్ గా చిట్యాల రాకేష్, సున్నిత ప్రాంతాల ప్రముఖ్ గా అరుణ్ సాయి, చట్ట విరుద్ధ ప్రముఖ్ గా సూర మహేష్, స్వావలంబన ప్రముఖ్ గా గోనే వినయ్ మరియు రాజు, లను నియమించారు. ఈ సందర్భంగా హిందూవాహిని తెలంగాణా ప్రాంత సంఘటన్ ముడుపు యాది రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచ దేశాల్లో మన దేశం అభివృధిలో, మన హైందవ సంస్కృతిలో మనల్ని చూసి ఎన్నో దేశాలు నేర్చుకుంటూన్నాయి. అలాంటి తరుణంలో కొంత మంది రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి హిందువులను చిన్న చూపు చూస్తున్నారు. హిందువులు సంగటితం కావాల్సిన అవసరం సమయం వచ్చింది హిందూ మతము దూషించిన మన సంస్కృతిని అవమాన పరిచిన వాళ్ళని తరిమి కొట్టాలని. దేశ కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క హిందూ వాహిని కార్యకర్త దేశం కోసం మన హైందవ ధర్మం పట్ల కట్టుబడి ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు, తొందర్లోనే జిల్లా వ్యాప్తంగ అన్ని గ్రామాల్లో మండల, పట్టణ కేంద్రం లలో పూర్తి స్థాయి కమిటీలను వేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ వేముల సంతోష్ మరియు తెలంగాణ ప్రాంత అధ్యయన ప్రముఖ్ గట్ల ప్రకాష్ మరియు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.





## ర్యాగింగ్ నిషేధ చట్టంపైన జూనియర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థుల అవగాహన

జనగామ జూలై 27 (ప్రజామంటలు):
జనగామ జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఇ. సుచరిత ర్యాగింగ్ నిషేధ చట్టంపైన జనగామ ఎబివి జూనియర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఈ. సుచరిత మాట్లాడుతూ ర్యాగింగ్ చేయటం చట్టరీత్యా నేరము దానివలన పిల్లల భవిష్యత్తు పాడవుతుంది అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నట్లు అయితే వెంటనే ప్రిన్సిపాల్ లేదా కాలేజీ లెక్చరర్లకు తెలియజేయాలన్నారు. ద ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ 2012 పై విద్యార్థినులకు వారి రక్షణపై అనేక రకాల ఉదాహరణలతో వారికి వివరంగా తెలియజేశారు. బాలికలు ఇంటికి వెళ్లేటప్పుడు ఎవరు అనుసరిస్తున్నారో అసభ్యంగా ఎవరు ప్రవర్తిస్తున్నారో తెలుసుకొ వాలని, చుట్టుపక్కల వారిని పరిశీలించాలి అన్నారు. ఒంటరిగా దూర ప్రయాణాలు చేస్తుంటే చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. చదువుపై శ్రద్ధ చూపమన్నారు తల్లిదండ్రులు, పెద్దవాళ్లు, టీచర్లు అనుభవంతో చెప్తారు. అది మన మంచికే అని ఆలోచించండి అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఇ. సుచరిత తో పాటు ఎబివి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. కనకరాజు, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రవీంద్ర అడ్వకేట్ , అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ. జోష్నా అడ్వకేట్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్. శ్రీహరి పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. సత్య ప్రసాద్స్కూల్ లో నిన్న విద్యార్థి అనుమానస్పద మృతి, విద్యార్థుల అస్వస్థ గురించి గురుకుల పాఠశాలలో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.

## తెలుగు వెలుగు జాతీయ శ్రీగురుభ్యోనమః ప్రశంసాపత్రము అందుకున్న చౌడూరి నరసింహారావు

హైదరాబాద్ జులై 27 (ప్రజామంటలు):
న్యూ నాగోలు కు చెందిన ప్రఖ్యాత కవి, పత్రికా రచయిత, విమర్శకులు, విశ్లేషకులు, చౌడూరి కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, "సాహిత్య కళా విభూషణ" శ్రీ చౌడూరి నరసింహారావు కు తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదికవారి జాతీయ స్థాయి శ్రీగురు భ్యోనమః ప్రశంసా పత్రముతో సత్కారం లభించింది. గురు పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాలం ద్వారా జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒక విశేష సాహిత్య కార్యక్రమంలో పాల్గొని తాను రచించిన "సద్గురువు జ్ఞాన కల్పతరువు" అనే కవితతో పాల్గొన్నారు. వారు తమ కవితలో...."శిలలా పడియున్న శిష్యునిలోఅవివేక జడత్వాన్ని దూరం చేసి, విజ్ఞాన చైతన్యాన్ని కలిగించి, అద్భుత శిల్పంలా శిష్యుని ఇలతీర్చిదిద్దు అభినవ శిల్పాచార్యుడు గురువు," "ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి శిష్యుని గొనిపోయే, ఉన్నత జీవిత మార్గ దర్శకుడు గురువు." "తనను ఆశ్రయించిన శిష్యునికి, జ్ఞాన కల్ప తరువు గురువు." అనే కవిత కు శ్రీచౌడూరి ప్రతిభాపాటవాలను గుర్తించి, ఈ సత్కారాన్ని అందించారు. ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పాండిచ్చేరి, యానం రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కవులు సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందినకవుల ప్రశంసలను అందు కున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు వెలుగు జాతీయ అధ్యక్షులు రవి శేఖర సత్య






నారాయణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్వీ ఫౌండేషన్ చైర్మన్ మోటూరి నారాయణరావు, వేదిక ప్రధాన సలహాదారులు కీలపర్తి దాలి నాయుడు, గౌరవ అధ్యక్షులు గంటా మనోహర్ రెడ్డి, ఏపీ అధ్యక్షులు మీసాల చిన్న గౌరీ నాయుడు, తెలంగాణ అధ్యక్షురాలు పైడి నవనీత రవీందర్, న్యాయ నిర్ణయితలు డాక్టర్ గౌరవరాజు సతీష్ కుమార్, మొదలగు భాషావేత్తలు, పండితులు శ్రీ చౌడూరి ని అభినందించారు. నాగోలుకు చెందిన చౌడూరికి జాతీయస్థాయి పురస్కారం లభించడం పట్ల స్థానిక రచయితలు సాహితీవేత్తలు, చౌడూరి కళా పీఠం సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలు షురూ..

తరలిస్తున్నారు. ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ఎ÷-లో 14,349 క్యూసెక్కులు, ఔట్ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్ఎ÷-లో 1595, ఔట్ఎ÷-లో 391 క్యూసెక్కులుగా ఉంది.

# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

**హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన - అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు**

**బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం - కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం**

## హరీష్ రావుకు డిప్యూటి సిఎం భట్టి గట్టిగా కౌంటర్

హైదరాబాద్,జులై27(ఆర్ఎన్ఎ):

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్ధాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వ మైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము' అని హరీష్ రావు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హరీష్ రావు మధ్య సంవాదం నడిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి హరీష్ రావు సవాల్ విసిరారు. భట్టి విక్రమార్క వస్తే.. రాష్ట్రంలో కరెంట్ ఎలా ఉందో అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద నిలబడి.. దారిలో వెళ్లే ప్రజలను అడుగుదామని అన్నారు. కరెంట్ సరఫరా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాగుందా? 8 నెలల కాంగ్రెస్ పాలనలో బాగుందా? అని ప్రజలనే అడుగుదామన్నారు. తమ పార్టీలో ఉండి వెళ్లిన కేకే ఇంటికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వెళ్లినప్పుడు కరెంట్ పోయిందని గుర్తు చేశారు. ఇదే అంశాన్ని అన్ని పత్రికలు ప్రధాన శీర్షికలో ప్రచురించాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చురకలంటించారు. సభలో పదే పదే అడ్డుతగలకుండా ఉండే బాగుంటుందని హితవు చెప్పారు. జూపల్లిని ఉద్దేశించి నీ లిక్కర్ కత, మద్యం లెక్కలు అన్నీ చెప్తానంటూ సెటైర్లు వేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. ప్రతిపక్ష నేతలు మాట్లాడేటప్పుడు తమను టీవీలో చూపించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని చూపించడం లేదని కోడ్ చేశారు హరీష్ రావు. ఇక్కడ తమపైనా అలాగే వివక్ష చూపిస్తున్నారని అన్నారు. హరీష్ రావు ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాహుల్ గాంధీ కంటే పదిరెట్లు ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. కాగా, మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. రాహుల్ బాటలో నడవటం కాదు.. ఆయన చెప్పినట్లు ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు.. సభలో తాను మాట్లాడటానికి సమయం ఇవ్వాలని హరీష్ రావు కోరారు.బడ్జెట్ కంటే ప్రధానమైనది సభకు ఏం ఉండదన్నారు. బడ్జెట్‌పై ప్రసంగానికి సమయం ఇవ్వం అంటే ఎలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము చేసిన అప్పులు మాత్రమే చెబుతున్నారని.. తాము పెంచిన ఆస్తుల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవన్నీ చెప్పడానికి తనకు సమయం కావాలని హరీష్ రావు కోరారు.'బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. ఆ సంఖ్య ప్రకారం మీకొచ్చే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి' అని హరీష్ రావుకు స్పీకర్ సూచించారు. శ్రీధర్ బాబు సైతం హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారన్నారు. ఆయన సమయం అయిపోయిందన్నారు. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.



# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

### చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ

### హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

హైదరాబాద్ (ప్రజా మంటలు):



తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెల్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేద న్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

### ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క



హైదరాబాద్ (ప్రజా మంటలు):

తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శిలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

# జమ్మూ కశ్మీర్‌లో మరోసారి ఎదురుకాల్పులు.. - జవాను మృతి..!

శ్రీనగర్ (ప్రజా మంటలు):

జమ్మూ కశ్మీర్ లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. కుప్వారా జిల్లాలో నియంత్ర రేఖ వెంబడి పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ జరిపిన దాడిని మన సైన్యం భగ్నం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ సైనికుడు మరణించగా.. ఆర్మీ మేజర్ సహా నలుగురు గాయపడ్డారు. ఈ ఆపరేషన్‌లో ఓ పాకిస్థానీ ఉగ్రవాదిని మన సైన్యం మట్టుబెట్టింది.శనివారం తెల్లవారుజామున మచల్ సెక్టార్‌లోని కుంకడి ఫార్వర్డ్ పోస్ట్ వైపు వెళ్తున్నవారిని భద్రతా దళాలు పసిగట్టాయి. దీంతో వారిని ప్రశ్నించేలోపే.. పాక్ ఆర్మీకి చెందిన బ్యాట్ (ఖజీనితిబబిజీని ఃనీతీటవతీ ంఞబితినీని ఎవజీఎ) స్క్వాడ్ కాల్పులు జరిపి వెనక్కి పరుగులు తీసింది. దీంతో అప్రమత్తమైన భారత భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. దాదాపు మూడు గంటల పాటు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. ఈ ఘటనలో ఆర్మీ మేజర్ సహా నలుగురు భారత సైనికులు తీవ్రంగా గాయపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనలో భారత ఆర్మీకి చెందిన ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలిసింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదిగా అనుమానిస్తున్న వ్యక్తి కూడా మరణించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది.



# తెలంగాణ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎపికి రాజధాని లేదు కనుక ఎక్కువ నిధులు ఇచ్చాం

### కేంద్రమంత్రి రామదాస్ అథవాలే వెల్లడి



మెదక్,జులై27 (ప్రజా మంటలు):

తెలంగాణ అభివృద్ధికి కేందప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి రామదాస్ అథవాలే తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని లేకపోవడంతో ఎక్కువ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలు సమానమేనని వివరించారు. దేశంలోని 85 శాతం మంది పేదల కోసం మోదీ సర్కార్ పనిచేస్తుందని చెప్పారు. శనివారం మెదక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే , మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాస్ అథవాలే మాట్లాడుతూ... కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాజిక, ఆర్థిక న్యాయం దిశగా ఉందని ఉద్ఘాటించారు. సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ కోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండా ముద్ర రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు వ్యాఖ్యానించారు. ఉజ్వల యోజన పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేదలకు 3 కోట్ల ఇల్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటు రాలేదని బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చారని తెలిపారు. సౌత్ ఇండియాలో ఎన్డీయే మెజార్టీ స్థానాలు సాధించిందని.. అందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకాలేదని.. ఐదేళ్లు మోదీ నేతృత్వంలో పనిచేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తమ పార్టీ పనిచేస్తుందని రామదాస్ అథవాలే పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి పోకున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులు వస్తాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కేంద్రం రూ.26 వేల కోట్లను కేటాయించిందని రాష్ట్ర బ్జడెట్ సమావేశంలోనే ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అవగాహన లేకుండా కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నామని బట్టకాల్చి మీదేసి కాంగ్రెస్ సీట్లు పెంచుకుందని ఆరోపించారు. నెహ్రూ తర్వాత మోదీ మూడేళ్లు వరుసగా ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. నాలుగోసారి గెలిచేందుకు మోదీ సర్కార్ ముందుకు సాగుతోందని వివరించారు. తెలంగాణ పేరు వచ్చిందా.. అని అడుగుతున్నారని.. సీఎం కొడంగల్‌కు కేటాయించిన నిధుల్లాగే మెదక్ నియోజకవర్గానికి కూడా రూ.4, 600 కోట్లు ఇవ్వాలి కదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

# నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు

### నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ (ప్రజా మంటలు):



తెలంగాణ బడ్జెట్‌లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. గతంలో టూరిజం మంత్రిగా ఉన్న ఆయన నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలి. ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరానికి రూపాయి తీసుకురాలేని వాళ్లకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదు. కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. కేంద్రం నిధులు ఇవ్వలేదని మేం అంటుంటే.. భాజపా వాళ్లు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత భాజపా ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కిషన్‌రెడ్డి చెప్పాలి. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తాం. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయం నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి అయింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగింది. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారాస నేతలు వెళ్లారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

## ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు

## ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి





న్యూఢిల్లీ,జూలై27 (ప్రజా మంటలు): అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి. ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలింలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలు కోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కో వాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యామ్నాయ నేతగా చూసి ఎన్నుకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రబుత్వం అరాచకం చేస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

## పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి

## సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం



విజయవాడ,జూలై27 (ప్రజా మంటలు): ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభి ప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిట ీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించు కోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించ గలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రజలు నడుం బిగిస్తేనే మంచిది.

# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,జూలై27 (ప్రజా మంటలు): వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్‌ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# దుర్గా మంటపాల నిర్వహణకు 365 కోట్లు

## మమత బెనర్జీ నిర్ణయంతో నిధులు వృథా

## నిధుల దుర్వినియోగంపై విపక్షాల మండిపాటు



కోల్‌కతా,జూలై27 (ప్రజా మంటలు): పశ్చిమ బెంగాల్‌లో దుర్గాష్టమి నవరాత్రులు అత్యతం వైభవంగా జరుపుకుంటారు. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు రెండు నెలల ముందునుంచే భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. అయితే పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి శుభవార్త చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది. వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, వచ్చేయేడు లక్ష రూపాయలు ఇస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చుల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండిపడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండపాల కోసం 280కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు

హైదరాబాద్ (ప్రజా మంటలు): భాగ్యనరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహుదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడించారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా.. లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెత్తి÷ల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959 226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడించారు. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు.ంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది. చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు.



చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు. మొగల్‌పురా, మీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను మీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com